కనకదుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్రపతి

టీ మీడియా, అక్టోబర్ 14 , విజయవాడ :



రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. అంతరాలయంలో పూజల అనంతరం అర్చకులు రాష్ట్రపతికి వేదాశీర్వచనం ఇచ్చారు. ఆలయ అధికారులు పట్టువస్త్రాలు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. ఇంద్రకీలాద్రికి చేరుకున్న రాష్ట్రపతికి హోంమంత్రి అనిత, ఎంపీ కేశినేని చిన్ని, ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ స్వాగతం పలికారు. క్యూలైన్లలోని భక్తులకు నమస్కారం చేస్తూ రాష్ట్రపతి ముందుకు సాగారు.అంతకుముందు దిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి రాష్ట్రపతి ముర్ము చేరుకున్నారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు కమలేశ్ పాశ్వాన్, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు లోకేశ్, అనిత, కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో విజయవాడకు చేరుకున్నారు. రాష్ట్రపతి పర్యటన దృష్ట్యా అరగంటపాటు దర్శనాలు నిలిపివేశారు.



గురువారం 15/10/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

ఐడీబీఐ లో 60శాతం వాటా విక్రయానికి ఆమోదం

⏭ రూ. 52 వేల కోట్లకు ఫెయిర్‌ఫాక్స్‌తో డీల్

⏭ అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి

టీ మీడియా, అక్టోబర్ 14 , ఢిల్లీ బ్యూరో :



కేంద్ర ప్రభుత్వం బుధవారం కీలక ప్రకటన చేసింది. ప్రభుత్వ రంగ సంస్థల్లో తమ వాటాను తగ్గించుకోవడం, ఆర్థిక రంగంలో ప్రైవేట్ పెట్టుబడుల్ని ప్రోత్సహించడం దిశగా కేంద్ర ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఐడీబీఐ బ్యాంకులో కేంద్ర ప్రభుత్వం, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కలిపి 60.72 శాతం వాటాను కెనడాకు చెందిన ఫెయిర్‌ఫాక్స్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్ అనుబంధ సంస్థ అయిన 10955230 కెనడా కి విక్రయించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ డీల్ విలువ రూ. 52878 కోట్లు. ఈ విక్రయం పూర్తయి, అవసరమైన నియంత్రణ సంస్థల అనుమతులు లభించిన తర్వాత బ్యాంకు నియంత్రణ ఫెయిర్‌ఫాక్స్ చేతికి వెళ్లనుంది.ఎయిర్‌ఇండియా విక్రయం తర్వాత దేశంలో అతిపెద్ద వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణల్లో ఇది నిలిచింది. ఇక్కడ మొత్తం వాటా విక్రయంలో కేంద్ర ప్రభుత్వ వాటా 30.48 శాతం కాగా, ఎల్ఐసీ తన 30.24 శాతం వాటాను విక్రయిస్తోంది. ఈ లావాదేవీ పూర్తయితే భారతదేశ ఆర్థిక రంగంలోనే ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్) ఇదే అవుతుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. దాదాపుగా ఐదేళ్లకుపైగా సాగుతున్న ఐడీబీఐ బ్యాంక్ వాటా విక్రయ ప్రక్రియలో ఈ నిర్ణయం కీలక ముందడుగుగా భావిస్తున్నారు. కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కేబినెట్ నిర్ణయాల వివరాల్ని సాయంత్రం వెల్లడించారు. ఇక్కడ వాటా విక్రయం తర్వాత కూడా కేంద్రం, ఎల్ఐసీ కలిపి ఐడీబీఐ బ్యాంకులో సుమారు 34 శాతం వాటాను కలిగి ఉంటాయని స్పష్టం చేశారు. పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ విభాగం కార్యదర్శి అరుణిష్ చావ్లా ప్రకారం– ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోపే ఈ బ్యాంక్ విక్రయ లావాదేవీని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇక ఫెయిర్‌ఫాక్స్ సంస్థ ఇప్పటికే సీఎస్‌బీ బ్యాంకులో వాటా కలిగి ఉంది. ఐడీబీఐ బ్యాంక్ కొనుగోలు పూర్తయ్యాక ఆ బ్యాంకులో వాటాల పరిస్థితిపైనా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. సీఎస్‌బీ బ్యాంకును ఐడీబీఐ బ్యాంకులో విలీనం చేయడం లేదా రెండేళ్లలోపు వాటాలను పూర్తిగా ఉపసంహరించుకోవడం వంటి రెండు ఆప్షన్లలో ఫెయిర్‌ఫాక్స్ ఒకటి ఎంచుకోవాల్సి ఉంటుందని తెలుస్తోంది.

9 ఏళ్ల ప్రక్రియ ఇలా

2017 మే– తొలిసారి తగినంత మూలధనం లేకపోవడం, ఆస్తులపై రాబడి అంతగా లేకపోవడం కారణంగా పలు ప్రమాణాల్ని ఐడీబీఐ బ్యాంక్ పాటించకపోవడంతో ఆర్బీఐ దీనిపై ఆంక్షలు విధిస్తూ ఫ్రేమ్‌వర్క్ పరిధిలోకి తీసుకొచ్చింది.2019 జనవరి– ఎల్ఐసీ ఈ ఐడీబీఐ బ్యాంకులో 51 శాతం వాటా కొనుగోలు చేసింది. తర్వాత దీనిని ప్రైవేట్ బ్యాంకుగా ఆర్బీఐ వర్గీకరించింది.2021 మార్చి– ఈ బ్యాంకు ఆర్థిక పనితీరు మెరుగుపడినట్లు గుర్తించిన ఆర్బీఐ, దాదాపు నాలుగేళ్ల తర్వాత ప్రాంప్ట్ కరెక్టివ్ యాక్షన్ పరిధి నుంచి తొలగించింది.2021 ఏప్రిల్– ప్రభుత్వ వ్యూహాత్మక వాటా విక్రయానికి అనుగుణంగా, ఈక్విటీ వాటా తగ్గింపు ప్రతిపాదనకు ఎల్ఐసీ ఆమోదం తెలిపింది.2021 మే– కేంద్రం, ఎల్ఐసీ వాటా విక్రయానికి ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది.2022 అక్టోబరు– వాటా విక్రయం కోసం బిడ్స్‌కు ఆహ్వానించారు.2023 జనవరి– పలు ఔత్సాహిక సంస్థల నుంచి ప్రతిపాదనలు అందుకుంది.2026 జనవరి– కొంత కాలం ప్రక్రియ ఆగిపోగా, 2026 జనవరిలో మళ్లీ బిడ్స్‌కు ఆహ్వానించింది.2026 ఫిబ్రవరి– ఫెయిర్‌ఫాక్స్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్, ఎమిరేట్స్ ఎన్‌బీడీ నుంచి ఫైనాన్షియల్ బిడ్స్ అందాయి.2026 మార్చి– ప్రభుత్వ రిజర్వ్ ధర కంటే తక్కువకు బిడ్స్ దాఖలు కావడంతో విక్రయ ప్రక్రియ మళ్లీ నిలిపివేశారు.2026 ఏప్రిల్– వాటా (మిగతా 2లో)

సింగరేణిని దివాళా తీయించేందుకు కుట్ర



⏭ మాజీమంత్రి కేటీఆర్

టీ మీడియా, అక్టోబర్ 14 , గోదావరిఖని :

సింగరేణిని దివాళా తీయించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని మాజీమంత్రి కేటీఆర్ ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి కార్మిక గర్జన పాల్గొన్న కేటీఆర్ కేంద్ర, (మిగతా 2లో)

విద్యుత్ అంతరాయాలపై సీఎం రేవంత్ ఆగ్రహం

⏭ సరఫరా సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశం

టీ మీడియా, అక్టోబర్ 14 ,హైదరాబాద్ బ్యూరో :



విద్యుత్ అంతరాయాలపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నిసార్లు చెప్పినా పరిస్థితుల్లో మార్పు రావడం లేదన్న సీఎం ప్రమాదం ఉన్నా ఉత్పత్తి పెంచడం లేదని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, కరవు పరిస్థితులపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు. ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎస్ సంజయ్ జాజు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. జిల్లాలవారీగా వర్షాభావ పరిస్థితులను సీఎంకు అధికారులు వివరించారు.

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సస్పెండ్ చేస్తాం

నైనీ, మహానది నుంచి బొగ్గు లింకేజీలు ఏర్పాటు చేశామని రేవంత్ రెడ్డి తెలిపారు. బొగ్గు లింకేజీలు ఉన్నా విద్యుత్ ఉత్పత్తి ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఏ ఒక్కరినీ ఉపేక్షించేది లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే స్పెషల్ సీఎస్, జెన్‌కో సీఎండీని సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. విద్యుత్ అంతరాయాలకు (మిగతా 2లో)



ఎయిర్ ఇండియా విమానం హైజాక్ హెచ్చరిక



⏭ ఎమర్జెన్సీ ల్యాండింగ్

టీ మీడియా, అక్టోబర్ 14 , ఢిల్లీ బ్యూరో :

జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ నుంచి దిల్లీ వస్తున్న ఎయిర్ ఇండియా విమానానికి పెను ప్రమాదం తప్పింది. సుమారు 306 మంది ప్రయాణికులు ఉన్న విమానం నుంచి హైజాక్? సంకేతాలు రావడంతో అప్రమత్తమైన (మిగతా 2లో)

టీడీపీ, జనసేన చర్చలు సఫలం



⏭ 2 రోజుల్లో జాబితా

టీ మీడియా, అక్టోబర్ 14 , అమరావతి బ్యూరో :

స్థానిక ఎన్నికల్లో కూటమి సీట్ల సర్దుబాటు పంచాయితీకి తెరపడింది. మేయర్ పీఠాల దగ్గర మొదలైన చర్చలు అభ్యర్థుల ప్రకటన దిశగా చేరాయి. సీట్ల కోసం కొట్టుకుంటున్నారన్న సంకేతాలు ఇవ్వకుండా ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా కూటమి పార్టీల నేతలు సర్దుబాటు చేసుకున్నారు. సీఎం చంద్రబాబుతో జనసేన నేతల సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా చంద్రబాబుకు జనసేన నేతలు ధన్యవాదాలు తెలిపారు.భేటీ అనంతరం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు రోజుల్లో కలిసే పోటీ చేసే అభ్యర్థుల్ని ప్రకటిస్తామని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో పోటీపై టీడీపీ, జనసేన చర్చలు సఫలమయ్యాయని శ్రీనివాస్ తెలిపారు. సీట్ల కోసం గొడవ పడుతున్నామనే సంకేతాలు ఇవ్వబోమని స్పష్టం చేశారు. ఇప్పుడే కాదు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోనూ కలిసే వెళ్తామని అన్నారు. మా కూటమి రెండు రోజుల్లో ఒకే జాబితా ప్రకటిస్తోందని చెప్పారు.

ఫ్రెండ్లీ కాంటెస్ట్‌కు తావులేదు

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిగానే పోటీ చేస్తున్నామని బలంగా ఉన్నచోట గెలవాలని చంద్రబాబు చెప్పారని (మిగతా 2లో)

'బ్లూ డ్రమ్' హత్య కేసులో సంచలన తీర్పు



⏭ భార్య, ప్రియుడికి మరణశిక్ష

టీ మీడియా, అక్టోబర్ 14 , ఇంద్రనగర్ :

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'బ్లూ డ్రమ్' హత్య కేసులో మేరఠ్ కోర్టు (మిగతా 2లో)

‘బ్లూ డ్రమ్’ హత్య కేసులో సంచలన తీర్పు

(మొదటి పేజీ తరువాయి)
కీలక తీర్పు ఇచ్చింది. భర్తను అత్యంత దారుణంగా హత్య చేసి, మృతదేహాన్ని ముక్కలుగా చేసి నీలిరంగు డ్రమ్‌లో పెట్టి సిమెంట్‌తో పూడ్చిపెట్టిన భార్య ముస్కాన్ రస్తోగీ, ఆమె ప్రియుడు సాహిల్ శుక్లాలకు మేరఠ్ జిల్లా కోర్టు ఉరిశిక్ష ఖరారు చేసింది. ఈ ఇద్దరు క్షమించరాని నేరం చేశారని జిల్లా న్యాయమూర్తి అరవింద్ కుమార్ మిశ్రా తీర్పులో స్పష్టం చేశారు.ఈ హత్య కేసులో సెప్టెంబరు 30న కోర్టు నిందితులిద్దరినీ దోషులుగా తేల్చింది. బుధవారం తుది విచారణ నేపథ్యంలో భద్రతా కారణాల రీత్యా జైలు నుంచి ముస్కాన్, సాహిల్‌లను వర్చువల్ విధానంలో న్యాయమూర్తి ఎదుట హాజరయ్యారు. వాదనలు పూర్తయిన అనంతరం న్యాయమూర్తి తీర్పును వెలువరిస్తూ నిందితులిద్దరికీ ఉరిశిక్ష ఖరారు చేశారు. అలాగే పలు సెక్షన్ల కింద రూ.20,000 జరిమానా కూడా విధించింది. సుమారు ఏడాదిన్నర పాటు జరిగిన సుదీర్ఘ విచారణలో ప్రాసిక్యూషన్? పలు కీలక వివరాలను సేకరించింది. మొత్తం 126 విచారణలు, సుమారు 22 మంది సాక్ష్యుల వాంగ్మూలాలను సేకరించింది. హత్య చేయడమే కాకుండా అందుకు సంబంధించిన సాక్ష్యాలను ధ్వంసం చేయడంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇద్దరూ చేసిన నేరం క్షమించరాదని పేర్కొంది. ఇలాంటి నేరాలు సమాజంలో తీవ్ర భయాన్ని సృష్టించే అవకాశం ఉందని వ్యాఖ్యానించింది.

అసలేం జరిగింది?

పోలీసుల కథనం ప్రకారం, ఈ ఉదంతం ఉత్తర్?ప్రదేశ్?లో 2025 మార్చిలో జరిగింది. ఇంద్రనగర్?లో సౌరభ్? రాజ్?పుత్?, ముస్కాన్? రస్తోగి ఇద్దరూ భార్యభర్తలు నివాసంముంటున్నారు.? అయితే, సౌరభ్? స్నేహితుడైన సాహిల్ శుక్లాతో ముస్కాన్?కు పరిచయం ఏర్పడి, అది వివాహేతర సంబంధానికి దారితీసింది. ఇది గమనించిన భర్త సౌరభ్?, ముస్కాన్?ను గట్టిగా మందలించాడు. దీంతో ఇద్దరి మధ్య గొడవలు తీవ్ర స్థాయికి చేరాయి. అయితే, ఎలాగైనా భర్త అడ్డు తొలగించుకోవాలని ప్రియుడుతో కలిసి సౌరభ్?ను చంపేయడానికి ప్లాన్? చేసింది ముస్కాన్?.

టీడీపీ, జనసేన చర్చలు సఫలం

(మొదటి పేజీ తరువాయి)
బొలిశెట్టి శ్రీనివాస్ వెల్లడించారు. ఎవరి మనోభావాలూ దెబ్బతినకుండా ముందుకెళ్తున్నామని చెప్పారు. స్థానిక సంస్థల్లో సింగిల్ అజెండాతోనే పోటీ చేస్తున్నామని టీడీపీ, జనసేన చర్చల్లో ఏకాభిప్రాయం కుదిరిందని తెలిపారు. స్థానిక పరిస్థితుల మేరకు ఎవరు పోటీ చేయాలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఇన్ని సీట్లలో పోటీ చేయాలని ఇంకా లెక్కలేమీ వేసుకోలేదని ఫ్రెండ్లీ కాంటెస్ట్‌కు తావులేదని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ స్పష్టం చేశారు.అధినేత పవన్ కల్యాణ్ చెప్పినట్లు క్యాడర్ సంతృప్తి చెందేలా పోటీ ఉంటుందని విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలిపారు. ఎవరు ఎక్కడ పోటీ చేయాలనే దానిపై మూడు పార్టీలకు స్పష్టత ఉందని అన్నారు. దీంతో కూటమిలో సీట్ల సర్దుబాటుపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడినట్లయింది. చర్చల దశ దాటి ఉమ్మడి అభ్యర్థుల ప్రకటనకు కూటమి సిద్ధమవుతోంది.

చంద్రబాబుతో బీజేపీ నేతలు భేటీ

సీఎం చంద్రబాబుతో బీజేపీ నేతలు సమావేశమయ్యారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యమంత్రితో పాటు సమన్వయ కమిటీ సభ్యులతో చర్చలు చేపట్టారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీ పోటీ చేసే స్థానాలపై ప్రధానంగా చర్చించారు. దీంతో టీడీపీ, జనసేన మధ్య సర్దుబాటుతో పాటు బీజేపీకి కేటాయించే స్థానాలపైనా కసరత్తు సాగింది. మొత్తంగా, కూటమిలో సీట్ల సర్దుబాటు చర్చలు ప్రకటనల దశకు చేరాయి. మూడు పార్టీల మధ్య సమన్వయం, క్యాడర్ సంతృప్తి, ఉమ్మడి అభ్యర్థుల ఎంపిక ఇప్పుడు కీలకంగా మారాయి.

అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు

⏭ ఇందిరమ్మ ఇండ్లు

టీ మీడియా, అక్టోబర్ 14, దేవరకద్ర:



దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో దేవరకద్ర మండలం మున్సిపాలిటీ కి చెందిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసి అనంతరం రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్స్ పంపిణీ చేసి తదనంతరం రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్?ఎస్? ప్రభుత్వం చేసిన అప్పులకు, నెలకు 6500 కోట్ల రూపాయల మిత్తిలు కట్టుకుంటూ? కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు.గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు.ప్రతి ప్రభుత్వ పథకం అమలు అవ్వాలంటే రేషన్ కార్డు తప్పనిసరి అని, పేదలకు రేషన్ కార్డు ఆత్మగౌరవం లాంటిదని, అలాంటి ముఖ్యమైన రేషన్ కార్డులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు..నిరంతరం ప్రజా సంక్షేమం, మహిళా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండి, మరోసారి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ప్రజానీకాన్ని కోరిన ఎమ్మెల్యే జియంఆర్ తదనంతరం రైతులకు ఉచితంగా వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ లు సర్పంచులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేక్కెర్ల సునీత పెద్ద మనసు

⏭ సొంత ఖర్చులతో చీరల పంపిణీ

టీ మీడియా, అక్టోబర్ 14, ఆళ్లపల్లి :



పండుగ ఏదైనా పేద, గొప్ప అనే తేడా లేకుండా అందరూ సంతోషంగా గడపాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న మర్కోడు గ్రామం రెండో వార్డ్ మెంబర్ కేక్కెర్ల సునీత మరోసారి తన పెద్ద మనసు చాటుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని, శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద గ్రామానికి చెందినఆడపడుచులందరికీ తన సొంత ఖర్చులతో చీరలను పంపిణీ చేసి ఆదర్శంగా నిలిచారు.స్థానిక మహిళలు ఎటువంటి లోటు లేకుండా సంతోషంగా బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలనే ఉద్దేశంతో సునీత స్వయంగా ముందుకు వచ్చి ఈ బహుమతిని అందించడం గ్రామస్థులను ఎంతగానో ఆకట్టుకుంది.?శ్రీ కనకదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ చీరల పంపిణీ కార్యక్రమానికి మర్కోడు గ్రామపంచాయతీ సర్పంచ్ సుతారి రమాదేవి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ.. ప్రజల మధ్య ఉంటూ, వారి కష్టసుకలో భాగమయ్యే నాయకురాలే నిజమైన ప్రజా ప్రతినిధి అని కొనియాడారు. కేక్కెర్ల సునీత తన సొంత నిధులతో మహిళలకు చీరలు పంపిణీ చేయడం అభినందనీయమని, ఆమె సేవలు గ్రామ అభివృద్ధికి మరింత స్ఫూర్తినిస్తాయని ప్రశంసించారు.

ప్రజల మనసు గెలుచుకున్న సునీత

ఎన్నికల్లో ఇచ్చిన హామీలకే పరిమితం కాకుండా, ఎప్పుడూ ప్రజల క్షేమమే కోరుకునే నాయకురాలిగా కేక్కెర్ల సునీత మర్కోడు గ్రామంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వార్డు అభివృద్ధి కోసం శ్రమిస్తున్న ఆమె.. ఈ పండుగ వేళ మహిళల మోముల్లో చిరునవ్వులు చూడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడంపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుతారి కృష్ణ యూత్ నాయకులు భరత్ సాయి కీసరి లాలు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు భారీ సంఖ్యలో స్థానిక ఆడపడుచులు పాల్గొని కేక్కెర్ల సునీతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సంగిశెట్టి యశోదమ్మకు కాంగ్రెస్ నేతల నివాళి

టి మీడియా ، అక్టోబర్ 14 ، ఖమ్మం రూరల్ సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మహిళా అధ్యక్షురాలు సంగిశెట్టి యశోదమ్మ పార్థివదేహానికి ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోత్ కిషోర్ నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా యశోదమ్మ మృతి పట్ల వారు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని యశోదమ్మకు నివాళులర్పించారు.



ఐడీబీఐ లో 60శాతం వాటా విక్రయానికి ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)
విక్రయ ప్రక్రియను ప్రభుత్వం తిరిగి ప్రారంభించింది.2026 జులై– సవరించిన ఆర్థిక బిడ్లను సమర్పించాలని ప్రభుత్వం మళ్లీ సంస్థల్ని ఆహ్వానించింది. మళ్లీ అదే రెండు సంస్థల నుంచి బిడ్స్ వచ్చాయి.2026 అక్టోబర్– ఇప్పుడు ఫెయిర్‌ఫాక్స్ అనుబంధ సంస్థకు వాటా విక్రయానికి ఎట్టకేలకు కేంద్రం ఆమోదం లభించింది.

రైల్వే ఉద్యోగులకు బోనస్

ఇదే సమయంలో రైల్వే ఉద్యోగులకు ప్రొడక్టివిటీ లింక్డ్ బోనస్‌కు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక్కడ 78 రోజుల వేతనానికి సమాన మొత్తం బోనస్ రూపంలో సిబ్బంది అందుకోనున్నారు. దుర్గాపూజ, దసరా పండగల నేపథ్యంలో ప్రతి ఏడాది మాదిరిగానే ఉద్యోగులకు కానుకగా ప్రకటించింది. కేంద్రం నిర్ణయం వల్ల 11.40 లక్షలకుపైగా రైల్వే సిబ్బందికి ప్రయోజనం దక్కనుంది. ఈ బోనస్ కోసం కేంద్రం రూ. 2009.61 కోట్లను వెచ్చించనుంది. అర్హత కలిగిన రైల్వే ఉద్యోగికి గరిష్ఠంగా ఈ బోనస్ రూ. 17951 వరకు అందనుంది. రైల్వేలోని పలు విభాగాలకు చెందిన నాన్– గెజిటెడ్ ఉద్యోగులకు ఈ బోనస్ వర్తిస్తుంది. ఇందులో ట్రాక్ మెయింటెయినర్లు, లోకో పైలట్స్, గార్డ్, స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు ఉంటారు. ఇదే సమయంలో జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం కొనసాగింపునకు కూడా కేంద్రం ఆమోదం తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుంచి 2030–31 వరకు ఐదేళ్ల కాలానికి ఇది వర్తిస్తుంది. దీని కోసం రూ. 53,428 కోట్లు కేటాయించారు. ఇక ఈ పథకాన్ని ప్రధాన మంత్రి సామాజిక సహాయ యోజనగా కూడా మార్చారు.

సింగరేణిని దివాళా తీయించేందుకు కుట్ర

(మొదటి పేజీ తరువాయి)
రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు గుప్పించారు. సింగరేణికి రావాల్సిన నైనీ బొగ్గుగనిలో వాటాలు కుదరక కుంభకోణాలు బయటపడ్డాయని పేర్కొన్నారు. 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని కేంద్రం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంపై మండిపడ్డారు. సింగరేణి కుంభకోణాల్లో కాంగ్రెస్, దీంజీ కమీషన్లు పంచుకునేందుకు సంస్థను కొల్లగొడుతున్నారని ఆరోపణలు గుప్పించారు. సింగరేణికి బకాయిపడ్డ రూ.60 వేల కోట్లను ఎప్పుడిస్తారో చెప్పాలని డిమాండ్ కేటీఆర్ చేశారు.

కుంభకోణాలు వారే బయటపెట్టుకుంటున్నారు

సింగరేణిలో నైనీ కుంభకోణాన్ని అడ్డుకున్నట్లు మంత్రి కోమటిరెడ్డి చెప్పారని, కుంభకోణం అడ్డుకోవడం వల్ల ప్రభుత్వానికి రూ.30 వేల కోట్లు మిగిలాయని చెప్పారని కేటీఆర్ తెలిపారు. రేవంత్‌రెడ్డి మింగుదామనుకుంటే కోమటిరెడ్డి కాపాడారట అన పేర్కొన్నారు. వాటాలు కుదరక కుంభకోణాలు వారే బయటపెట్టుకుంటున్నారని, నైనీ స్కామ్ అనగానే వాటాలు కుదరక టెండర్లు రద్దు చేశారని, సైట్ విజిట్ సర్టిఫికెట్ రూల్ పేరిట రూ.10 వేల కోట్ల స్కామ్ జరిగిందని వెల్లడించారు. సోలార్, జిలెటిన్ స్టిక్స్‌తో పాటు మరో నాలుగైదు స్కామ్‌లు జరిగాయని, ఆధారాలతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాశాం, గవర్నర్‌ను కలిశామని, సింగరేణి కార్మికుల జీవితాలు ఆగం చేస్తున్నారని విచారణ కోరామని పేర్కొన్నారు.

విద్యుత్ అంతరాయాలపై సీఎం రేవంత్ ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)
వెంటనే కారణాలు తెలపాలని అధికారులను సీఎం ఆదేశించారు. విద్యుత్, తాగునీటి సమస్యలు తీవ్రం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్న రేవంత్ రెడ్డి తాగునీటి సరఫరా సజావుగా సాగేలా ప్రణాళికలు రూపొందించాలని అదికారులను ఆదేశాలు జారీ చేశారు.

ఎల్‌నినో విపత్తుపై అవగాహన కల్పించాలి

క్యూర్ పరిధిలో నిర్మాణ రంగానికి ఎస్టీపీలు శుద్ధి చేసిన నీరు వాడాలని అధికారులను సీఎం ఆదేశించారు. పశుగ్రాసానికి ఇబ్బందులు రాకుండా చూడాలని, ఎల్‌నినో విపత్తుపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి మండలంలో గ్రూప్–1, 2 అధికారులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని, మండలాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు సీఎస్‌కు అందించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు.

ఎయిర్ ఇండియా విమానం హైజాక్ హెచ్చరిక

(మొదటి పేజీ తరువాయి)
సిబ్బంది జైపూర్‌లో అత్యవసర ల్యాండింగ్ చేశారు. అయితే, ఈ హైజాక్? వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. తొలుత బాంబు బెదిరింపులు వచ్చినట్లు వార్తలు వచ్చాయి. ప్రస్తుతం ఈ విషయంపై అధికారులు దర్యాప్తు చేపట్టారు.

బుధవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో అహ్మదాబాద్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ కు, ఏఐ2030 విమానం నుంచి కొన్ని సెకన్ల పాటు అత్యవసర సంకేతం అందింది. విమానం హైజాక్? చేశారా? లేదా అసాధారణ పరిస్థితులు తలెత్తాయా? అని సూచించే ‘స్క్వాక్ కోడ్ 7500’ను పైలట్? యాక్టివేట్? చేశారు. విమానం నుంచి ఈ సిగ్నల్? వచ్చిన వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అధికారుల సూచన మేరకు విమానాన్ని దారి మళ్లించి జైపుర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్ చేశారు.

ప్రయాణికులంతా సురక్షితమే

అనంతరం భద్రతా తనిఖీలు నిర్వహించి, ప్రయాణికులను విమానం నుంచి దించి టెర్మినల్ భవనానికి తరలించినట్లు జైపూర్ విమానాశ్రయ యాజమాన్యం తెలిపింది. భద్రతా బలగాలు విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాయి. “ప్రయాణికులను టెర్మినల్ భవనానికి తరలించాం. ప్రస్తుతం అంతా క్షేమంగా ఉన్నారు. వారి భద్రతపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రయాణికులను తిరిగి దిల్లీకి పంపేందుకు అధికారులు ఇప్పటికే చర్యలు చేపట్టారు” అని విమానాశ్రయ వర్గాలు తెలిపాయి.

పైలట్? పొరపాటు వల్లే హైజాక్? హెచ్చరిక అయితే, పైలట్? పొరపాటున స్క్వాక్? 7500 నొక్కడం వల్ల ఈ హెచ్చరిక వెలువడిందని పోలీసు వర్గాలు అనుమానిస్తున్నాయి. అయితే, హైజాక్? హెచ్చరిక నేపథ్యంలో విమానాన్ని పరిశీలించడానికి విమాన నిర్వహణ ఇంజినీర్లను పిలిపించారు. హైజాక్ హెచ్చరిక ఎలా యాక్టివేట్ అయిందో, స్క్వాక్ 7500 కోడ్‌ను నొక్కడానికి ప్రేరేపించిన విషయాలను నిర్ధారించడానికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఒక దర్యాప్తును ప్రారంభించింది.

అసలు స్క్వాక్ 7500 అంటే ఏమిటి?

స్క్వాక్ 7500 అనేది ఇంటర్నేషనల్? ట్రాన్స్‌పాండర్ కోడ్. అంటే, విమానంలోకి చట్టవిరుద్ధంగా జోక్యం చేసుకోవడం, హైజాకింగ్ లేదా బలవంతపు స్వాధీనం వంటిదని అర్థం. ఈ కోడ్‌లు 0 నుంచి 7 వరకు అంకెలను ఉపయోగిస్తాయి. ఇది వ్యవస్థల్లో విమానానికి గుర్తింపు సంఖ్యలా పనిచేస్తుంది. అంతేకాదు, పైలట్లు రేడియో ద్వారా మాట్లాడే పరిస్థితి లేనప్పుడు, తమ విమానంలోని ట్రాన్స్‌పాండర్ పరికరంలో ‘7500’ అనే 4 అంకెల కోడ్‌ను సెట్ చేస్తారు. దీనివల్ల ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ల రాడార్ స్క్రీన్‌పై విమానం హైజాక్‌కు గురైనట్లు వెంటనే అలర్ట్ కనిపిస్తుంది.

ఫ్లైదుబాయ్? ఘటన జరిగిన కొద్దిరోజులకే కాగా, ఇటీవల జరిగిన ఫ్లైదుబాయ్? ఘటన ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. దుబాయ్ నుంచి ఇజ్రాయెల్‌కు బయల్దేరిన విమానంలో కాక్?పిట్?లో ఇద్దరు పైలట్ల మధ్య తీవ్ర ఘర్షణ నెలకొంది. విమానాన్ని కూల్చేందుకు కోపైలట్ పన్నిన ఉగ్ర కుట్రను భారత కెప్టెన్? పైలట్? స్మిత్? మచ్చర్ దీటుగా ఎదుర్కొన్నారు. కో పైలట్? దాడిలో రక్తమోడుతున్నా అతడితో పోరాడి ఎంతో మంది ప్రాణాలను కాపాడారు. అనంతరం ఆ విమానాన్ని సౌదీ అరేబియాలో అత్యవసరంగా ల్యాండ్? చేశారు. ప్రస్తుతం అబుదాబి ఆసుపత్రిలో స్మిత్? మచ్చర్? చికిత్స పొందుతున్నారు. ఉగ్ర కుట్రను భగ్నం చేయడంలో స్మిత్? మచ్చర్? చూపిన ధైర్య సాహసాలను పలు దేశాధినేతలు కొనియాడారు.

ఎం బి బి ఎస్ సీటు సాధించిన యువతి



⏭ సన్మానించిన మాజీ మంత్రి

టీ మీడియా, అక్టోబర్ 14 పెబ్బేరు:

వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలోని అంబేద్కర్ నగర్ కు చెందిన గణపురం రామని కూతురు భవాని కి సంగారెడ్డి రాజరాజేశ్వరి మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు వచ్చిన సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి భవానీ ని శాలువా కప్పి అభినందించారు ఆయన మాట్లాడుతూ విద్య అన్ని రంగాలలో మంచి అభివృద్ధి ఇస్తుందని ప్రతి ఒక్కరు బాగా చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 1వ వార్డు కౌన్సిలర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ సాయినాథ్ అదేవిధంగా కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించినడాక్టర్ అర్ ఎస్ ప్రవీణ్ కుమార్



టీ మీడియా, అక్టోబర్ 14 పెబ్బేరు:

వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలోని అంబేద్కర్ నగర్ కాలనీలో కిష్టయ్య గారి రాజేష్ మల్లీశ్వరి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ పార్టి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ అర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ 1వ వార్డు కౌన్సిలర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రే స్వామి కౌన్సిలర్లు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

14 నెలల చిన్నారి మృతి!



టీ మీడియా ,అక్టోబర్ 14 , ఖమ్మం రూరల్:

ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. తీవ్ర అనారోగ్యానికి గురైన 14 నెలల చిన్నారి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది.చిన్నారికి ఫిట్స్ రావడంతో పాటు మెదడుకు సంబంధించిన సమస్య ఉన్నట్లు వైద్యులు గుర్తించినట్లు సమాచారం. వైద్య చికిత్స పొందుతున్నప్పటికీ చిన్నారి ప్రాణాలు కోల్పోవడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.పసిపాప మృతితో తీర్థాల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

అధ్యక్షుడిగా ఎన్నికైన మిత్రునికి సన్మానం



టీ మీడియా, అక్టోబర్ 14, పెబ్బేరు:

వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణానికి చెందిన గాల్ రెడ్డి ఇటీవల జరిగిన ఆర్టీసీ గద్వాల డిపో యూనియన్ ఎన్నికల్లో ఎంప్లాయీస్ యూనియన్ తరపున పోటీ చేసి అధ్యక్షుడిగా విజయం సాధించారు.ఈ సందర్భంగా పదో తరగతి మిత్రబృందం పెబ్బేరులో గాల్ రెడ్డిని ఘనంగా సన్మానించింది. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి విజయాలు సాధించాలని మిత్రులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గాల్ రెడ్డి స్నేహితులు దయాకర్ రెడ్డి, సహదేవుడు, మోహన్ గౌడ్, తాజుద్దీన్, కిషోర్, మొబైల్ షాప్ రాజు, గంగన్న, మెకానిక్ మధు, మాలపల్లి రాములు, పెబ్బేరు రాములు, ట్రైలర్ తిరుమలేష్, గుర్రంగడ్డ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై టాస్క్‌ఫోర్స్ దాడులు

⏭ ఇసుక టిప్పర్, జేసీబీ పట్టివేత

టీ మీడియా, అక్టోబర్ 14 , బూర్గంపహాడ్ :

బూర్గంపహాడ్ మండలంలో ఇసుక అక్రమ రవాణాపై జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు కొరడా ఝుళిపించారు. బూర్గంపహాడ్ మండల కేంద్రమైన కొల్లు సమీపంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్, ఇసుక లోడ్ చేస్తున్న జేసీబీని టాస్క్ ఫోర్స్ సీఐ రమాకాంత్ ఆధ్వర్యంలో ఎస్ఐలు సుమన్, రామకృష్ణ బుధవారం స్వాధీనం చేసుకున్నారు. ఇసుక అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారం అందడంతో రమాకాంత్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఎస్ఐలు సిబ్బందితో అక్కడకు చేరుకుని అక్రమంగా ఇసుక లోడ్ చేస్తున్న జేసీబీ, రవాణాకు సిద్ధంగా ఉన్న



టిప్పర్‌ను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

వ్యవసాయ బావిలో పడి

⏭ ఇద్దరు యువకులు మృతి

టీ మీడియా, అక్టోబర్ 14, జగిత్యాల :

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం చింతకుంట గ్రామంలో వ్యవసాయ బావిలో పడి ఇద్దరి యువకులు మృతి చెందిన సంఘటన బుధవారం వేకువ జామున చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గుంటూరు జిల్లా వినుకొండ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు భవన నిర్మాణ కార్మికులుగా పనిచేసేందుకు ఈ వారంలో చింతకుంటకు వచ్చారు.

మంగళవారం రాత్రి పని ముగించుకుని గ్రామ శివారులో గల వ్యవసాయ బావి వద్ద మద్యం సేవిస్తూ ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో జారిపడి మృతి చెందినట్లు స్థానికులు గుర్తించారు. ఒకరు ఆనంద్ బాబు (23) మరో



యువకుడు సంజీవ్ (22) గుర్తించారు. వివరాలు సేకరిస్తున్నారు. పూర్తి వివరాలు సంఘటన స్థలాన్ని ఎస్సై రవి కిరణ్ పరిశీలించి తెలియాల్సి ఉంది.

ఆర్జేసి కళాశాలలో బతుకమ్మ సంబరాలు

టీ మీడియా, అక్టోబర్ 14 ,ఖమ్మం:

తెలంగాణా సాంప్రదాయానికి చిహ్నం బతుకమ్మ పండుగ అని యస్.బి.ఐ.టి., ఆర్జేసికళాశాల ల ఛైర్మన్ గుండాల కృష్ణ అన్నారు.బుదవారం కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా ఊరు వాడలలో బతుకమ్మ వేడుకులను నిర్వహిస్తామని, చిన్న పెద్ద తేడా లేకుండా రాష్ట్ర పండుగలా జరుపుకుంటామని తెలిపారు. తెలంగాణా పూల పండుగగా పిలుచుకొనే బతుకమ్మ పండుగను విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం ఆనందదాయకంగా ఉందని అన్నారు. తొమ్మిది రోజులపాటు వివిధ పేర్లతో నిర్వహించే ఈ వేడుకలకు వివిధ ప్రాంతాలలో వివిధ కథలతో ముడిపడి ఉందని, చరిత్ర ఏదైనా వేడుకలను నిర్వహించడంలో శాస్త్రీయ కోణం కూడా లేకపోలేదని అన్నారు. భావితరాలు తమ తెలంగాణా సాంప్రదాయ మూలాలు మరిచిపోకుండా ఇటువంటి వేడుకలు దోహదపడతాయని తెలిపారు. టెక్నాలజీల వెంట పరిగెత్తె ఈ రోజులలో ఇటువంటి



పండుగలు సాంప్రదాయాన్ని, విలువలను గుర్తు చేస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకలలో విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలతో హో రెత్తించారు.ఈ కార్యక్రమం లో కళాశాల కరస్పాండెంట్ గుండాల కవిత,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.లింగయ్య,ఇంటర్ కళాశాల ఇన్చార్జి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సర్ ప్రక్రియ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

⏭ సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం

టీ మీడియా,అక్టోబర్14,సింగరేణి(కారేపల్లి):

ఎన్నికల కమిషన్ రాజ్యాంగబద్ధంగా,స్వతంత్రంగా వ్యవహరించాల్సి ఉండగా 'సర్' ప్రక్రియ పేరుతో రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం విమర్శించారు.కారేపల్లిలోని భాగం రామనర్సయ్య భవన్‌లో సీపీఐ(ఎం) సింగరేణి మండల కమిటీ,శాఖ కార్యదర్శుల సమావేశం వల్లబోయిన కొండలరావు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా భూక్య వీరభద్రం మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల ఓట్లను తొలగించారని పేర్కొన్నారు.సుప్రీంకోర్టు తీర్పుల స్ఫూర్తికి విరుద్ధంగా ఓటరు నమోదు ఫారం-6 నిబంధనల్లో మార్పులు చేయడం ప్రజల ఓటు హక్కును దెబ్బతీయడమేనని విమర్శించారు.ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని,చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు,యువజనులు,ప్రజలు దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళనలు చేస్తుంటే వారిపై తీవ్రమైన నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని ఆరోపించారు.ప్రజా ఉద్యమాలపై ఎమర్జెన్సీ కాలాన్ని తలపించే విధంగా ఆంక్షలు విధించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ప్రజాస్వామ్య వ్యవస్థలు,చట్టాలపై గౌరవం లేదని విమర్శించారు.'సర్' ప్రక్రియలో అవకతవకలు



జరుగుతున్నాయని,చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎంపికకు సంబంధించిన చట్టాల్లో మార్పులు చేయడం వంటి చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.ప్రజా ఉద్యమాలకు ప్రచారం రాకుండా ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడం,సామాజిక మాధ్యమాల్లో వాస్తవాలను వక్రీకరించడం వంటి చర్యలతో ప్రజల గొంతును ఎక్కువకాలం అణచివేయలేరన్నారు.కేంద్ర ప్రభుత్వ విధానాలతో అంతర్జాతీయ స్థాయిలో దేశ ప్రతిష్ఠ దెబ్బతింటోందని విమర్శించారు.రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.అధిక ధరలు,నిరుద్యోగం,రైతులు,వ్యవసాయ కూలీల సమస్యలతో పాటు ప్రజా సంపద పరిరక్షణ కోసం పోరాటాలే మార్గమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కే.నరేంద్ర,వజ్జా రామారావు,కురసం శ్రీను,బానోత్ కిషన్,గంగాధర్,ఉపేందర్,పాల్తీయ రాంజి,వాంకుడోత్ బాబురావు,చల్లా మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రియుడి కోసం డ్రగ్స్ కొరియర్‌గా యువతి

⏭ 110 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం

టీ మీడియా, అక్టోబర్ 14 , విజయవాడ:

విజయవాడలో మరోసారి డ్రగ్స్ సరఫరా కలకలం రేపింది. రైల్వేస్టేషన్లో పోలీసులు 11 లక్షల రూపాయల విలువ చేసే 110 గ్రాముల సింథటిక్ డ్రగ్?ను పట్టుకున్నారు. స్టేషన్లో ఈగల్, జీఆర్పీ అధికారులు సంయుక్త తనిఖీలు నిర్వహిస్తుండగా ఆరో ప్లాట్ ఫారంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న నాగసౌమ్య అనే యువతి నుంచి ఈ డ్రగ్స్?ను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఖరీదైన సింథటిక్ డ్రగ్?ను బెంగుళూరు నుంచి విజయవాడ తీసుకొస్తున్నట్లు గుర్తించారు. నిందితురాలిని మీడియా ముందు ప్రవేశపెట్టగా జీఆర్పీ డీఎస్పీ జయసూర్య నిందితురాలి అరెస్టు వివరాల్ని వెల్లడించారు.విజయవాడ పంటకాల్వ రోడ్డుకు చెందిన నాగసౌమ్య, నెల్లూరు జైల్లో ఉన్న ప్రియుడు వర్ధన్?ను బెయిల్ పై విడిపించేందుకు బెంగళూరు నుంచి డ్రగ్స్? తీసుకు వస్తూ కొరియర్?గా మారిందని డీఎస్పీ జయసూర్య వివరించారు. విజయవాడకు చెందిన పాత నిందితుడు బషీర్ కోసం బెంగళూరు నుంచి విజయవాడకు నాగసౌమ్య డ్రగ్స్ రవాణా చేసినట్లు వెల్లడించారు. సౌమ్యను డ్రగ్స్ రవాణా చేయమని ప్రోత్సహించిన



బషీర్ కోసం గాలిస్తున్నట్లు డీఎస్పీ వివరించారు.

తహసీల్దార్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు



టీ మీడియా, అక్టోబర్14, దమ్మపేట :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బతుకమ్మ పండుగ వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి, రాంబాబు పాల్గొని బతుకమ్మ పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, తెలంగాణ సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తుందని వివరించారు. దమ్మపేట తహసీల్దార్ మద్దినేని మురళి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి ఈ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ గొప్పతనాన్ని చాటుతూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి, రాంబాబు పాల్గొని బతుకమ్మ పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, తెలంగాణ సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తుందని వివరించారు. దమ్మపేట తహసీల్దార్ మద్దినేని మురళి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి ఈ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ గొప్పతనాన్ని చాటుతూ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు



⏭ **రిజర్వాయర్లలోకి నీటి**

ఎత్తిపోత ప్రారంభం

టీ మీడియా, అక్టోబర్ 14, నాగర్‌కర్నూల్ :
నాగర్‌కర్నూల్ జిల్లాలో నార్లాపూర్? పంప్? హౌస్?లో రెండో పంపును మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. రెండు బాహుబలి మోటార్లతో నార్లాపూర్ రిజర్వాయర్లలోకి నీటి ఎత్తిపోత ప్రారంభమైంది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలలోని కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు చేసి బాహుబలి పంప్?లను ప్రారంభించారు.దక్షిణ తెలంగాణకు సాగునీరందించే లక్ష్యంతో చేపట్టిన కీలకమైన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో కీలక ఘట్టం ఆవిష్కృతం అయింది. ప్రాజెక్టులోని తొలి పంప్ హౌస్‌లోని 2 బాహుబలి మోటార్లను పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారికంగా ప్రారంభించారు. శ్రీశైలంలో నీటి మట్టం రోజురోజుకు పడిపోతుండటంతో నార్లాపూర్‌లో నీటిని ఎత్తిపోసి నిల్వ చేసేందుకు పాలమూరు రంగారెడ్డిలోని రెండు పంపులను మంత్రి ప్రారంభించారు.దశాబ్దాలుగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వాసులు నీటికోసం ఎన్నో కష్టాలు పడ్డారు. అనేక ఉద్యమాలు, నిరసనల ఫలితంగా తొలుత జూరాలకు అనుబంధంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల కట్టాలని ఉమ్మడి రాష్ట్రంలోని ప్రభుత్వాలు భావించాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్?ఎస్ ఇక్కడ సరిపడా నీటి లభ్యత లేదనే ఉద్దేశంతో ప్రాజెక్టును శ్రీశైలం వెనక జలాలకు తరలించింది. సుమారు 50కు పైగా టీఎంసీల నీళ్లను వినియోగించుకునేలా వివిధ దశల్లో ఎత్తిపోతలు, రిజర్వాయర్లతో పనులు చేపట్టారు.బీఆర్?ఎస్? హయాంలో సింహభాగం పనులు పూర్తైనా కొన్ని పెండింగ్‌లో ఉన్నాయి. తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ దీన్ని పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తోంది. జూన్‌లో ప్రాజెక్టుల సందర్శన చేపట్టిన ముఖ్యమంత్రి డిసెంబర్ కల్లా పనులు పూర్తిచేసి కరివెన వరకు నీటిని తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పనులు వేగం పుంజుకున్నాయి.

రెండు బాహుబలి మోటార్లను ఆన్ చేసిన జూపల్లి

2023 సెప్టెంబర్‌లో నాటి సీఎం కేసీఆర్? నార్లాపూర్ పంప్ హౌస్‌లోని మొదటి పంప్ వెట్ రన్ నిర్వహించారు. ప్రస్తుతం 4 పంపులను సిద్ధం చేసిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అధికారులు 2 పంపులకు వెట్ రన్ సైతం నిర్వహించారు. తాజాగా ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనగా తాగునీటి ఇబ్బందులేర్పడే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికైతే కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలోని రెండు మోటార్ల ద్వారా మిషన్ భగీరథకు నీటి సరఫరా జరుగుతోంది. అయితే శ్రీశైలంలో రోజురోజుకూ నీటి మట్టాలు వేగంగా పడిపోతుండటంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. పాలమూరు-రంగారెడ్డిలోని నార్లాపూర్ రిజర్వాయర్?లో నీటి నిల్వ చేసుకుని అవసరమైనప్పుడు తాగునీటి కోసం వాడుకోవాలని భావిస్తోంది. నేడు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రెండు మోటార్లను ఆన్ చేసి నార్లాపూర్‌లో నీటిని ఎత్తిపోశారు.

రోజుకు అర టీఎంసీ నీళ్లు ఎత్తిపోత

పాలమూరు-రంగారెడ్డిలో ప్రాజెక్టులో నీటిని ఎత్తిపోసేందుకు బాహుబలి మోటార్లను వినియోగిస్తున్నారు. 145 మెగావాట్ల సామర్థ్యం కలిగిన నాలుగు మోటార్లను అమర్చారు. రెండు వెట్ రన్ పూర్తి కాగా మరో రెండింటికి చేయాల్సి ఉంది. ఒక్కో మోటారు రోజుకు 3 వేల క్యూసెక్కుల చొప్పున పావు టీఎంసీ నీళ్లను ఎత్తిపోస్తుంది. ప్రస్తుతం ఆన్ చేసిన రెండు మోటార్లు కలిసి రోజుకు అర టీఎంసీ నీళ్లను నార్లాపూర్‌లో ఎత్తిపోస్తాయి. వాటిని అవసరం మేరకు కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలోని ఎల్లూరు రిజర్వాయర్‌కు తరలించి మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాకు వినియోగించనున్నారు.

పాపికొండల బోటింగ్..



⏭ **భారీగా పర్యాటకుల తాకిడి**

టీ మీడియా, అక్టోబర్ 14 , భద్రాచలం :
తూర్పు కనుమల నడుమ ప్రకృతి అందాలకు నిలయంగా నిలిచే పాపికొండల ప్రయాణం పర్యాటకులకు అనిర్వచనీయమైన అనుభూతిని అందిస్తుంది. ఆకాశాన్ని తాకేలా కనిపించే పచ్చని కొండలు.. వాటి మధ్య నుంచి వయ్యారంగా సాగిపోయే గోదావరి నది.. నది ఒడ్డున కనిపించే పల్లె అందాలు.. వెరసి పాపికొండల విహారయాత్ర ప్రతి ఒక్కరికీ మరిచిపోలేని జ్ఞాపకాలను అందిస్తుంది. ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ గోదావరి నదిపై బోటు ప్రయాణం చేయడం పర్యాటకులకు ప్రత్యేకమైన అనుభూతిని కలిగిస్తుంది.పాపికొండల అందాలను వీక్షించాలనుకునే పర్యాటకులకు దారి పొడవునా ఎన్నో ప్రకృతి దృశ్యాలు కనువిందు చేస్తాయి. రాజమహేంద్రవరం నుంచి సుమారు 35 కిలోమీటర్ల ప్రయాణం అనంతరం గండిపోచమ్మ బోటు పాయింట్‌కు చేరుకోవచ్చు. అక్కడి నుంచి గోదావరి నదిపై బోటు ప్రయాణం మొదలవుతుంది. పచ్చని కొండలు, నదీ తీరంలోని గ్రామాలు, ప్రకృతి అందాల మధ్య సాగే ఈ ప్రయాణం పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తుంది. కొండల మధ్య నుంచి గోదావరి నది వంపులు తిరుగుతూ ప్రవహించే దృశ్యాలు చూపరులను కట్టిపడేస్తాయి. నిత్యం రద్దీగా ఉండే పట్టణ జీవితానికి దూరంగా.. ప్రశాంతమైన ప్రకృతి ఒడిలో కొంత సమయం గడపాలనుకునే వారికి పాపికొండల యాత్ర చక్కటి అనుభూతిని అందిస్తుంది.దాదాపు 75 రోజుల విరామం తర్వాత పాపికొండల బోటు ప్రయాణాలు తిరిగి ప్రారంభం కావడంతో పర్యాటక ప్రాంతం మళ్లీ సందడిగా మారింది. తొలి విడతలో రెండు బోట్లలో సుమారు 130 మంది పర్యాటకులు విహారయాత్రకు బయలుదేరారు. దసరా సెలవులు ప్రారంభం కావడంతో కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. బోటు ప్రయాణం ప్రారంభం కావడంతో పాపికొండలను సందర్శించాలనే పర్యాటకుల ఎదురుచూపులకు తెరపడింది. గోదావరి అలలపై సాగే ప్రయాణం, చల్లని గాలులు, పచ్చని కొండల అందాలు యాత్రికులకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.పాపికొండల ప్రాంతంలో పర్యాటకులను ఆకట్టుకునే ప్రదేశాలు ఎన్నో ఉన్నాయి. దేవీపట్నం పరిసర ప్రాంతాల నుంచి కనిపించే ప్రకృతి దృశ్యాలు ఒకప్పుడు అనేక చిత్రాల షూటింగ్‌లకు వేదికగా నిలిచాయి. పాపికొండలతో పాటు పేరంటాలపల్లి ప్రాంతం కూడా పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రకృతి అందాలు, గోదావరి నది పరవళ్లు, కొండల మధ్య కనిపించే పచ్చదనం ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. పాపికొండలు, పేరంటాలపల్లిని సందర్శించాలని చాలాకాలంగా ఎదురుచూస్తున్న పర్యాటకులు.. బోటు సర్వీసులు పునఃప్రారంభం కావడంతో తమ విహారయాత్రలకు సిద్ధమవుతున్నారు.ప్రత్యేకంగా దసరా సెలవుల నేపథ్యంలో పర్యాటకుల రాక మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రకృతి ప్రేమికులు, ఫొటోగ్రఫీపై ఆసక్తి ఉన్నవారు, కుటుంబ సమేతంగా విహారయాత్రకు వెళ్లాలనుకునే వారికి పాపికొండలు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా నిలుస్తున్నాయి. గోదావరి నదిపై బోటు ప్రయాణం నుంచి కొండల అందాల వరకు ప్రతి మలుపులోనూ కొత్త దృశ్యం పలకరిస్తుంది. అందుకే పాపికొండల యాత్ర కేవలం ఒక ప్రయాణం మాత్రమే కాదు.. ప్రకృతిని దగ్గరగా చూసే అవకాశం, జీవితాంతం గుర్తుండిపోయే మధురానుభూతి.

ఎస్సై పోగుల సురేష్ బాధ్యతల స్వీకరణ

టీ మీడియా, అక్టోబర్ 14 , తిరుమలాయపాలెం:
తిరుమలాయపాలెం పోలీస్‌స్టేషన్ నూతన ఎస్సైగా పోగుల సురేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏదూళ్ల బయ్యారం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై తిరుమలాయపాలెంకు వచ్చారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో అధికారికంగా బాధ్యతలు చేపట్టారుమండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంపై దృష్టి సారించనున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని నూతన ఎస్సైను మండల ప్రజలు ఆశిస్తున్నారు.



ఆత్మహత్య చేసుకోబోయిన వ్యక్తి



⏭ **కాపాడిన పోలీసులు**

టీ మీడియా, అక్టోబర్ 14 , మహబూబాబాద్ :
రాయుడు కిందపడి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని మహబూబాబాద్(టౌన్ బ్లూ కోట్స్ పోలీసు సిబ్బంది ప్రాణాలకు తెగించి కాపాడారు. బైక్ కొనుగోలు విషయంలో తండ్రితో గొడవపడిన ఓ వ్యక్తి మనస్తాపానికి గురై రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, సకాలంలో స్పందించిన మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన బ్లూ కోట్స్ సిబ్బంది రహీమ్, సురేష్‌లు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రైల్వే ట్రాక్‌పైకి వెళ్లి అతడిని సురక్షితంగా కాపాడారు.సీరోల్ మండలం తాళ్లసంకిస గ్రామానికి చెందిన ఒక వ్యక్తి బైక్ కొనుగోలు విషయంలో తండ్రితో జరిగిన గొడవ కారణంగా తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో మహబూబాబాద్ పట్టణానికి వచ్చి రైల్వే ట్రాక్‌పైకి వెళ్లినట్లు సమాచారం అందింది. వెంటనే స్పందించిన బ్లూ కోట్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, ప్రమాదకర పరిస్థితుల్లో రైల్వే ట్రాక్‌పై రిస్క్ తీసుకుని అతడిని పట్టుకుని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి ఒక విలువైన ప్రాణాన్ని కాపాడిన బ్లూ కోట్స్ సిబ్బంది రహీమ్, సురేష్‌లను మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు, టౌన్ ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి అభినందించారు.

అప్పు చెల్లించే విషయంలో వివాదం



⏭ **నేపథ్యంలో ఒక వ్యక్తిని హత్య**

టీ మీడియా, అక్టోబర్ 14 , కరకగూడెం:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో అప్పు లావాదేవీలకు సంబంధించిన వివాదం నేపథ్యంలో ఒక వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి, న్యాయస్థానం ముందు హాజరుపరిచారు..కలువల నాగారం గ్రామానికి చెందిన బాధావత్ విజయ తన కుమారుడు బాధావత్ రవిచంద్రను కరకగూడెం గ్రామానికి చెందిన మహమ్మద్ ఇమ్రాన్ హత్య చేసినట్లు ఈ నెల 12న కరకగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల దర్యాప్తులో మృతుడు రవిచంద్ర నిందితుడు ఇమ్రాన్‌కు రూ.80,000 అప్పుగా ఇచ్చినట్లు, ఆ నగదు తిరిగి చెల్లించే విషయమై ఇద్దరి మధ్య కొంతకాలంగా వివాదం కొనసాగుతున్నట్లు వెల్లడైంది.ఈ నేపథ్యంలో నిందితుడు పథకం ప్రకారం ఈ నెల 11వ తేదీ రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో రవిచంద్రను మోటార్ సైకిల్‌పై తీసుకెళ్లి కలువల నాగారం గ్రామ శివారులో అతనిపై దాడి చేసి, బెల్టుతో గొంతు బిగించి హత్య చేసినట్లు దర్యాప్తులో గుర్తించారు.ఈ కేసులో భాగంగా బుధవారం నిందితుడు మహమ్మద్ ఇమ్రాన్‌ను అతని ఇంటి వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. హత్యకు ఉపయోగించిన మోటార్ సైకిల్‌తో పాటు రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం న్యాయస్థానానికి తరలించారు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

డీజే ట్రాలీలో పేలిన టపాసులు..



● నలుగురికి గాయాలు

టీ మీడియా, అక్టోబర్ 14 , టేకులపల్లి:

టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామ పంచాయతీపరిధిలోని వెంకట్యతండాలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఓ మహిళ అంతిమయాత్రలో ఏర్పాటు చేసిన డీజే ట్రాలీ క్యాబిన్‌లో టపాసులు పేలడంతో నలుగురు గాయపడ్డారు. వీరిలో భూక్య రానా, ఆంగోతు ధ్రువన్ తీవ్రంగా గాయపడగా, ధరావత్ రవికుమార్‌తో పాటు మరో వ్యక్తికి గాయాలయ్యాయి.డీజే ట్రాలీ క్యాబిన్‌లో టపాసులు పేలడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. పేలుడు ధాటికి క్యాబిన్‌లో ఉన్నవారు గాయపడడంతో స్థానికులు వెంటనే వారిని ఆస్పత్రికి తరలించారు. తొలుత టేకులపల్లి రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స అందించగా, తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న టేకులపల్లి ఎస్ఐ కోగిల తిరుపతి టేకులపల్లి రిమ్స్ ఆస్పత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. అంతిమయాత్రలో టపాసులు పేలడంతో ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా తెలుస్తున్నప్పటికీ, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రూల్స్ అంటే లెక్కే లేదు



● 32 నెలల్లో ఏకంగా 3.77 కోట్ల ట్రాఫిక్ ఉల్లంఘనలు

టీ మీడియా, అక్టోబర్ 14 ,హైదరాబాద్ బ్యూరో :

కొందరు ఏ శుభకార్యానికో వెళ్లొస్తుంటారు. మరికొందరు ఉపాధిరీత్యా బయటకు వస్తుంటారు. ఇలా ఏదో ఒక అవసరం కోసం రోజులో ఒక్కసారైన రోడ్డు ఎక్కాల్సి వస్తుంది. ఈ క్రమంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి ఒక్కొసారి క్షేమంగా తిరిగిరాని పరిస్థితులు నెలకొంటున్నాయి. దీనికి ప్రధాన కారణం ట్రాఫిక్? ఉల్లంఘనలు. దీంతో అనేక మంది ప్రాణాలు కోల్పుతున్నారు. శాశ్వతంగా వైకల్యం బారినపడుతున్నారు. ట్రాఫిక్? నిబంధనల ఉల్లంఘనలపై భారీగా కేసులు నమోదవుతున్నా చాలా మంది వాహనదారుల్లో కనీస మార్పు రావడం లేదు. తాజాగా వెలువడిన గణాంకాలే ఇందుకు సజీవ సాక్ష్యం.తెలంగాణ వ్యాప్తంగా 2024 నుంచి ఈ ఏడాది ఆగస్టు 15 వరకు అంటే కేవలం 32 నెలల కాలంలో ఏకంగా 3,77,56,997 ట్రాఫిక్? ఉల్లంఘనలు నమోదయ్యాయి. ఇందులో ఆందళనకర స్థాయిలో హెల్మెట్? లేని ప్రయాణానికి సంబంధించినవే 2.48 కోట్ల కేసులున్నాయి.

అధికంగా నిర్లక్ష్య డ్రైవింగ్?తోనే

మద్యం మత్తులో డ్రైవింగ్? చేయటం, రాంగ్? రూట్?లో దూసుకెళ్లడం, హైస్పీడ్?లో వెళ్లటం, హెల్మెట్? పెట్టుకోకపోవడం వంటివి ప్రమాదాలకు దారి తీస్తున్నాయి. అవతలి వ్యక్తి సరిగ్గా వస్తున్నా కూడా వేరొకరి తప్పిదం వల్ల అనర్థాలు జరుగుతున్న ఘటనలు అనేకం ఉన్నాయి. నిర్లక్ష్య డ్రైవింగ్?తో రాష్ట్రంలో ప్రతి ఏడాది సగటున 7,500 మంది చనిపోతున్నారు. 32 వేల మందికి పైగా గాయపడుతున్నారు. ఈ జాబితాలో 48 శాతం మంది వాహనం నడుపుతూ గాయపడినవారైతే, మిగిలిన 52 శాతం మంది ఏ తప్పు చేయకపోయినా, నిర్లక్ష్యంగా డ్రైవింగ్? చేసినవారి కారణంగా బలైపోతున్నారు.

ప్రాణాలకు ముప్పుగా ఈ ఐదు నిర్లక్ష్యాలు

హెల్మెట్ లేకుండా వాహనం నడపడం మొత్తం ఉల్లంఘనల్లో దాదాపు 65 శాతం హెల్మెట్? లేకుండా నడిపిన కేసులే ఉన్నాయి. ఏవైనా అనుకోని ప్రమాదాల్లో తలకు గాయం కాకుండా హెల్మెట్? కాపాడగలదని తెలిసినా, అంతే నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారు.

తప్పుడు మార్గంలో వాహనం నడపడం ఇటువంటి ఉల్లంఘనలు 42.1 లక్షలకు పైగా నమోదయ్యాయి. కేవలం కొద్ది ప్రయాణ దూరాన్ని తగ్గించుకోవడం కోసం వాహనదారులు మృత్యువును కొనితెచ్చుకుంటారు.అతివేగం అతివేగానికి సంబంధించిన కేసులు 25.2 లక్షలకు పైగా నమోదయ్యాయి. వేగం పెరిగేకొద్దీ వాహనాన్ని నియంత్రించలేకపోవడం లేదా ఆపలేకపోవడం వారి జీవితాలకు ముగింపును తెచ్చిపెడుతోంది. మద్యం సేవించి వాహనం నడపడం మద్యం సేవించి వాహనం నడిపిన కేసులు 8,93,000కు పైగా నమోదయ్యాయి. మత్తులో డ్రైవింగ్? చేస్తూ ప్రాణాలు కోల్పోతున్నారు. రోడ్లమీదున్నవారి ప్రాణాలకు ముప్పు తెస్తున్నారు.

మొబైల్ ఫోన్ వాడకం వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ వాడిన కేసులు 7,25,000కు పైగా ఉన్నాయి. ఒక్కక్షణం ఫోన్? వైపు చూడటంతో అకస్మిక ప్రమాదాలను గురవుతున్నారు.

తీవ్ర పరిమాణాలు

ఒకవేళ ట్రాఫిక్? నిబంధనలను ఉల్లంఘిస్తే దానికి జరిమానా కట్టుకోవచ్చు. కానీ దాని కారణంగా ప్రమాదాలకు గురైతే పరిణామాలు పూర్తి భిన్నంగా ఉంటాయి. గాయపడితే చికిత్సకు అయ్యే ఖర్చు కుటుంబానికి భారంగా మారుతుంది. చిన్నపిల్లలు తల్లితండ్రులను కోల్పోవడం వంటి విషాదాలకు కారణం అవుతాయి. దీంతోపాటు మైనర్ల డ్రైవింగ్? కూడా అనేక ప్రమాదాలకు కారణం అవుతోంది. అధికారులు హెచ్చరిస్తున్నా, అవగాహన కల్పిస్తున్నా ఈ పరిస్థితుల్లో మార్పులు రావడం లేదు.

యూరియా యాప్ తిప్పలు!



● గంటల తరబడి రైతుల పడిగాపులు

టి మీడియా ,అక్టోబర్14, ఖమ్మం రూరల్ :

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ యూరియా బుకింగ్ యాప్ క్షేత్రస్థాయిలో రైతులకు ఇబ్బందులు సృష్టిస్తోంది. ఒకవైపు సాంకేతిక లోపాలు, సర్వర్ సమస్యలతో బుకింగ్ చేసుకోవడం కష్టంగా మారుతుండగా.. మరోవైపు బుకింగ్ ఐడీలు పొందిన రైతులకు సైతం సకాలంలో ఎరువులు అందడం లేదు. సహకార సంఘాల (సొసైటీల) వద్ద గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొనడంతో అన్నదాతలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

48 గంటల నిబంధన.. రైతులకు తప్పని నిరీక్షణ!

యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకున్న రైతులు 48 గంటల్లోపు ఎరువులను తీసుకోవాలనే నిబంధన ఉంది. అయితే, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు , ఎరువుల విక్రయ కేంద్రాలు నిర్దీత సమయానికి తెరుచుకోకపోవడం రైతులకు ఇబ్బందిగా మారుతోంది. అధికారులు, సిబ్బంది ఆలస్యంగా రావడం.. వచ్చిన తర్వాత కూడా సర్వర్ సమస్యలు, ఇతర సాంకేతిక కారణాలతో పంపిణీలో జాప్యం జరగడం వల్ల రైతులు వ్యవసాయ పనులను పక్కనపెట్టి రోజంతా క్యూలైన్లలో గడపాల్సి వస్తోందని వాపోతున్నారు.

ఉదయం 11 నుంచి సాయంత్రం 4:30 వరకు ఎదురుచూపులే!

వెంకటగిరి జోనల్ సహకార సంఘం కార్యాలయం వద్ద చోటుచేసుకున్న పరిస్థితి రైతుల ఇబ్బందులకు నిదర్శనంగా నిలుస్తోంది. యూరియా ఎరువుల కోసం రైతులు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు వేచి చూసినా సొసైటీ తలుపులు తెరవకపోవడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంటల తరబడి నిరీక్షించినా ఎరువుల



పంపిణీ ప్రారంభం కాకపోవడంతో తమ సమయం వృథా అవుతోందని ఆవేదన చెందుతున్నారు.

సమయపాలన ఏదీ?

వ్యవసాయ పనులు ఊపందుకున్న సమయంలో రైతులు ఎరువుల కోసం ఉదయం నుంచే పొలం పనులను వదులుకొని సొసైటీల వద్దకు వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్యాలయాలు సకాలంలో తెరవకపోవడం, పంపిణీలో జాప్యం జరగడం రైతులకు మరింత భారంగా మారుతోంది. కనీసం ఆలస్యానికి గల కారణాలను రైతులకు తెలియజేయకపోవడంపైనా వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

సకాలంలో యూరియా అందకపోతే పంటలకు నష్టం!

పంటలకు అవసరమైన సమయంలో యూరియా అందకపోతే దిగుబడిపై ప్రభావం పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే సాగు పనుల్లో నిమగ్నమైన అన్నదాతలు ఎరువుల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి రావడంతో సమయం, శ్రమ వృథా అవుతున్నాయని చెబుతున్నారు. సకాలంలో ఎరువులు అందకపోతే పెట్టుబడి నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల పర్యవేక్షణ ఏది?

ఆన్‌లైన్ బుకింగ్ విధానం రైతులకు సౌకర్యం కల్పించాల్సింది పోయి, అదనపు ఇబ్బందులకు కారణమవుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. యాప్‌లో సాంకేతిక సమస్యలను పరిష్కరించడంతో పాటు సొసైటీల్లో ఎరువుల పంపిణీ సమయపాలనను పర్యవేక్షించాలని రైతులు కోరుతున్నారు. కార్యాలయాలు నిర్దీత సమయానికి తెరిచేలా చర్యలు తీసుకోవాలని, బుకింగ్ చేసుకున్న రైతులకు ఎరువులు సకాలంలో అందేలా అధికారులు తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.రైతులకు సాంకేతిక పరిజ్ఞానం పేరుతో కొత్త తిప్పలు కాకుండా.. సాగుకు అవసరమైన ఎరువులు సులభంగా, సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది.

రోహిణి కార్తెను తలపిస్తున్న ఎండలు

⏭ జూలూరుపాడులో 38 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

టీ మీడియా, అక్టోబర్ 14 , జూలూరుపాడు:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో వాతావరణం పూర్తిగా వేసవి కాలాన్ని తలపిస్తోంది. అక్టోబర్ నెలలోనే ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మధ్యాహ్నం ఒంటిగంట దాటిన తర్వాత ఏకంగా 38 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కావడం గమనార్హం. ఈ ఉష్ణోగ్రతల తీవ్రత చూస్తుంటే మే నెలలో వచ్చే 'రోహిణి కార్తె' గుర్తుకు వస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ?సూర్యుడి ప్రతాపానికి భయపడి జనం మధ్యాహ్న సమయంలో ఇళ్ల నుండి బయటకు అడుగు పెట్టేందుకు జంకుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారులన్నీ వాహనాలు, జన సంచారం లేక నిర్మానుష్యంగా మారిపోయాయి.మరోవైపు, 'ఎల్ నినో' ప్రభావం వ్యవసాయ రంగంపై తీవ్ర దుష్ప్రభావం చూపుతోంది. ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో చెరువులు, కుంటలు,



చెలకల్లో సైతం నీరు అడుగంటిపోతోంది. పచ్చగా కళకళలాడాల్సిన పంట పొలాలు తగినంత నీరు అందక వడబడిపోతున్నాయి. ఈ అకాల ఎండలు, నీటి ఎద్దడి కారణంగా అటు సాధారణ ప్రజానీకంతో పాటు, ఇటు రైతాంగం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో పరిస్థితులు మరింత విషమిస్తాయేమోనని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలు, రైతులను ఆదుకునేందుకు అధికారులు తగిన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కిడ్నీ చికిత్సకు పోతే కాటికి పంపిండ్రు..

⏭ మెడికవర్‌లో న్యాయవాది మృతి!

టీ మీడియా, అక్టోబర్ 14, హైదరాబాద్ బ్యూరో :

కిడ్నీలో రాళ్లు తీయించుకోవడం కోసం కార్పొరేట్ హాస్పిటల్‌లో చేరిన ఓ యువ న్యాయవాది ప్రాణమే పోయింది. మూత్రపిండంలో రాయిని తీస్తే మెదడులో రక్తస్రావమై చనిపోయిందని వైద్యులు చెప్పడంతో బంధువులు, తోటి అడ్వకేట్లు ఆగ్రహం వ్యక్తంచేశారు. డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే యువతి చనిపోయిందని, హాస్పిటల్ ఎదుట మంగళవారం ఆందోళనకు దిగారు. బంధువులు, న్యాయవాదులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్కాజిగిరికి చెందిన సుధీర్‌కుమార్-గాయత్రీదేవి కూతురు ఐశ్వర్య (28) జూనియర్ న్యాయవాదిగా ప్రాక్టీస్ మొదలు పెట్టింది. 40 రోజుల క్రితమే పట్టాభి తో వివాహం జరిగింది. ఇటీవల కడుపులో నొప్పి రావడంతో వైద్యుల దగ్గర చూపించుకోగా కిడ్నీలో రాళ్లు ఉన్నాయని చెప్పారు.ఆపరేషన్ కోసం ఈ నెల 7న సికింద్రాబాద్ మెడికవర్ హాస్పిటల్‌లో చేరింది. అదే రోజున ఆమెకు శస్త్రచికిత్స చేశారు. 2 ఎంఎం సైజు రాళ్లు ఉన్న ఆమెకు అవసరం లేకున్నా ఆపరేషన్ చేశారని, వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే అపస్మారక స్థితికి చేరుకున్నదని కుటుంబసభ్యులు ఆరోపించారు. ఆమెను బ్రెయిన్ డెడ్‌కు గురైందని చెప్తున్నారని హాస్పిటల్ ఎదుట ఆదోళనకు దిగారు. పెద్ద ఎత్తున న్యాయవాదులు తరలివచ్చి సదరు డాక్టర్లను వెంటనే అరెస్టు చేయాలని,



హాస్పిటల్‌ను సీజ్ చేయాలని నినాదాలు చేశారు. ఐశ్వర్య చికిత్స కోసం ఇప్పటి వరకు రూ.7 లక్షలు ఖర్చు చేసినట్టు కుటుంబసభ్యులు తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో గోపాలపురం, మార్కెట్, తుకారాం గేట్, హాస్పిటల్ వద్ద పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించి బంధువులకు నచ్చజెప్పారు.

హెల్త్ బులెటిన్‌లో ఏమున్నదంటే

ఐశ్వర్య ఆరోగ్య పరిస్థితిపై సికింద్రాబాద్ మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యం హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. 'తీవ్ర కడుపునొప్పితో అక్టోబర్ 7న హాస్పిటల్‌లో చేరిన టీ ఐశ్వర్య (28)కు కిడ్నీ నుంచి మూత్రం ప్రవహించే మార్గంలో అడ్డంకిగా ఉన్న రాయిని ఆపరేషన్ ద్వారా తొలగించాం.. రక్తంలో ప్లేట్‌లెట్లు, తెల్ల రక్తకణాల సంఖ్య గణనీయంగా తగ్గడంతో శరీరంలో వాపు ంా వ డ ్ ం త ్ ో ఎంఐసీయూకు తరలించి చికిత్స అందించాం.. సీటీ స్కాన్‌లో మెదడులో రక్త స్రావమైనట్టు గుర్తించాం. ప్లేట్‌లెట్ల సంఖ్య తక్కువగా ఉండటంతో మందులతో చికిత్స అందించాం' అని పేర్కొన్నది.

రాష్ట్రంలో హెల్త్ మినిస్టర్ ఉన్నడా?

కిడ్నీ స్టోన్ సర్జరీతోని వేరే ఆర్గాన్ కూడా రియాక్ట్ అయ్యే ప్రమాదం ఉంటే మాకు ముందే చెప్పాలె. అది చెప్పకుండా రూ.9 లక్షలు ముందే కట్టించుకున్నరు. ముందే చెప్పిఉంటే మేము కిడ్నీ ఇస్తుంటిమి.. అమ్మాయి బతుకుతుండె.. అసలు కిడ్నీ స్టోన్ వస్తే మల్టీ ఆర్గాన్ డిజార్డర్ ఎట్లయితది? ఇదొక్కటే కాదు.. నెలలోజుల్లో ఈ హాస్పిటల్‌లో 9-10 మంది చనిపోయిండ్రు. అసలు రాష్ట్రంలో హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ ఉన్నడా లేడా? రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తున్నది? దీనిపై స్పందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. అడ్వకేట్ల పరిస్థితే ఇట్లుంటే సామాన్యుల సంగతేంది? మెడికవర్ హాస్పిటల్‌లపై కఠినమైన చర్యలు తీసుకోవాలి.